
మాట్లాడుతున్న డా.జి.చంద్రమోహన్‌రెడ్డి



# సాంకేతిక నైపుణ్యం సాధించాలి

- ఎలక్ట్రానిక్ పరికరాలు నిత్యజీవితంలో భాగమయ్యాయి
- ఎప్పటికప్పుడు మార్పులకు అనుగుణంగా అవగాహన పెంచుకోవాలి
- 'ఈనాడు-ఈతరం క్లబ్', లెనోవో ల్యాప్‌టాప్ అవగాహన కార్యక్రమంలో వక్తలు

ఈనాడు ఈతరం క్లబ్

START UP WITH lenovo

నార్సింగి, న్యూస్‌టుడే: సాంకేతిక రంగంలో వస్తున్న మార్పులపై ఎప్పటికప్పుడు విద్యార్థులు అవగాహన పెంచుకొని రాణించాలని మహాత్మాగాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంజీఐటీ) కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. నగర శివారు గండిపేటలోని ఎంజీఐటీ కళాశాలలో శనివారం 'ఈనాడు-ఈతరం' క్లబ్, లెనోవో ల్యాప్‌టాప్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు కంప్యూటర్ వినియోగం గురించి ఎప్పటికప్పుడు తెలిసి ఉండాలన్నారు. మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా విద్యార్థులు తమ నైపుణ్యాన్ని పెంచుకోవాల్సిన అవసరముందని సూచించారు. సాంకేతిక రంగంలో రోజుకో మార్పు చోటుచేసుకుంటోందని, వీటిని గమనిస్తూ ముందుకు సాగాలన్నారు. నైపుణ్యం లేని విద్యతో రాణించడం కష్టమన్నారు. కంప్యూటర్, ల్యాప్‌టాప్ తదితర వినియోగంపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కళాశాల సీఈసీ విభాగం అధిపతి నాగేశ్ మాట్లాడుతూ సాంకేతిక రంగం నేడు ప్రపంచాన్ని పాలిస్తోందన్నారు. గతంలో కేవలం ఫోన్ మాట్లాడుకోవడానికే పరిమితం కాగా నేడు అనేక అవసరాలకు ఉపయోగపడుతోందన్నారు. మాట్లాడే భాష, మాట్లాడే వ్యక్తిని కూడా గుర్తుపట్టే సాఫ్ట్‌వేర్ అందుబాటులోకి వస్తోందన్నారు. ప్రొ. ఎం. రవిచందర్ మాట్లాడుతూ ఆధునిక ఎలక్ట్రానిక్ పరికరాలు మానవుని దైనందిన జీవితంలో కీలకంగా మారాయని, నిత్యజీవితాన్ని సులువుగా మార్చేస్తున్నాయన్నారు. సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు పర్సనల్ కంప్యూటర్ ఎంతో అవసరం. అనేక విషయాలను అంతర్జాలం సహాయంతో తెలుసుకునేందుకు వీలుంటుందన్నారు. ఈ సందర్భంగా టెక్నికల్ క్విజ్, హూ ఐయామ్, ఫైండ్ ది లోగో, హూ ఆర్ దే వంటి విభాగాల్లో నిర్వహించిన క్విజ్ పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో అన్ని విభాగాల్లో అనిరుధ్‌రెడ్డి, శివకృష్ణ ప్రతిభ చూపి బహుమతులు అందుకోగా, మరో 55 మంది ప్రోత్సాహక బహుమతులు అందుకున్నారు.

## కొత్త విషయాలు తెలిశాయి

**– జి.నిఖిత, ఈసీఈ, తృతీయ ఏడాది**



విద్యార్థులకు ఈ కార్యక్రమం ఎంతో ఉపయోగకరం. అంతర్జాలం, కంప్యూటర్ వినియోగానికి సంబంధించి ఎంతో సమాచారం లభించింది. పలు కొత్త విషయాలు తెలిశాయి. ఇంజినీరింగ్ విద్యలోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా కంప్యూటర్, ల్యాప్‌టాప్ కీలకం.



## ఆసక్తి కలిగించింది

**– పి.మేఘన, ఐటీ, మొదటి ఏడాది**

ఈ అవగాహన కార్యక్రమం చాలా బాగుంది. సాంకేతిక విషయాలు తెలుసుకోవాలనే ఆసక్తి కలిగింది. సి-లాంగ్వేజ్ ప్రోగ్రాం. మేయిలింగ్ వంటివి ఎంతో ఉపయోగపడతాయి. తరగతి గదిలో లభించని అనేక విషయాలను అంతర్జాలం ద్వారా సేకరించడానికి పర్సనల్ కంప్యూటర్ తోడ్పడుతుంది.

## 'ఈనాడు' ఆధ్వర్యంలో నేడు ఉద్యోగ మేళా

ఈనాడు, హైదరాబాద్

ఆబిడ్స్‌లోని మెథడిస్టు కాలేజీ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఈనాడు ఆధ్వర్యంలో ఆదివారం ఉద్యోగ మేళా జరుగనుంది. ఉదయం 9.30గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. ఈ మేళాలో పలు కంపెనీలు పాల్గొని అభ్యర్థులను ముఖాముఖి నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకోనున్నాయి. ఔట్‌సోర్సింగ్ సర్వీస్‌లో ప్రముఖ కంపెనీ ఏజీస్, మెడ్విన్ ఆసుపత్రి, ఫార్చ్యూన్ ఇన్‌ఫ్రా డెవలపర్స్, మైండ్ మ్యాప్, ఎలికో, ఐడీబీఐ ఫెడరల్, సిమ్‌టెక్, సియర్రా సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్, ఆదిత్య హాస్పటల్స్, పాజిటివ్ హోమియోపతి, నిఖిల్ కన్సల్టెన్సీ, ర్యాండ్‌స్టాడ్ ఇండియా లిమిటెడ్, లాట్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్, ట్రాన్స్‌డైన్, బిగ్ సీ, ఇండస్ ఇండ్ బ్యాంక్, టుడేస్ హెల్త్‌కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, టెక్ మహీంద్రా బీపీవో లిమిటెడ్ కంపెనీలు ఉద్యోగ మేళాలో పాల్గొంటున్నాయి. ఐటీఐ, బీఎస్సీ, బీటెక్, ఎంబీఏ, ఎంకాం, బీకాం, బీఫార్మసీ, బీసీఏ, బీబీఎం, బీఏ తదితర పలు అర్హతలు ఉన్న వారు హాజరు కావొచ్చు. ఉద్యోగాన్ని బట్టి అర్హతను చూస్తారు.

స్వచ్ఛ భారత్ కోసం విద్యార్థులతో కమిటీలు